


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 21-01-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 104 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# పీఆర్సీపై పోరాటం

## ఏపీ వ్యాప్తంగా రోడ్డెక్కిన ఉపాధ్యాయ సంఘాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పీఆర్సీ జీవోలను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఇవాళ కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు రోడ్లమీది కొచ్చాయి. మరోవైపు కలెక్టరేట్ల ముట్టడితో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతుందని పోలీసులు ఉపాధ్యాయ సంఘాల నాయకులను బుధవారం రాత్రి నుంచి అడ్డుకున్నారు. కలెక్టరేట్ల ముట్టడికి అనుమతి లేదని నోటీసులిస్తూ చాలా చోట్ల గృహనిర్బంధాలు చేశారు. నోటీసులు పట్టించుకోకుండా వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాటు అన్ని కలెక్టరేట్ల వద్ద భారీగా పోలీసుల మోహరించారు. కలెక్టరేట్లకు వెళ్లే మార్గాల్లో తనిఖీలు చేశారు. ఫ్యాప్టో తలపెట్టిన ముట్టడి కార్యక్రమానికి పలు సంఘాలు మద్దతు తెలిపాయి.

కడప జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి సిద్ధమైన ఉపాధ్యాయ సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజాను గృహనిర్బంధం చేశారు. ప్రొద్దుటూరు నుంచి కడప కలెక్టరేట్‌కు వెళుతున్న ఉపాధ్యాయులను కొత్తపల్లె చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే బైఠాయించి ఆందోళన చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ముట్టడి కార్యక్రమాన్ని

తరువాయి 2లో..

### కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై

# ప్రత్యేక దృష్టి పెట్టండి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్టు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వన్ డిస్ట్రిక్ట్-వన్ ఎయిర్‌పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు.

బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్ అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రాయల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు.

నిర్వహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలికసదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీఎం

తరువాయి 2లో..

# పీఆర్సీ జీవోను వెంటనే రద్దు చేయాలి

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



కర్నూలు: పీఆర్సీ జీవోను వెంటనే రద్దు చేసి, ఉద్యోగులను మళ్లీ చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ....''ఉద్యోగులు లేకుండా ప్రభుత్వం పనిచేయలేదు.

రాష్ట్రంలో ఇంటి అద్దె పెరిగిపోయి, హెచ్‌ఆర్ఏ తగ్గించడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా కాకుండా ఎనిమి గవర్నమెంట్‌గా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు చేయలేదు. ఉద్యోగుల పక్షాన భాజపా అండగా ఉంటుంది'' అని సోము వీర్రాజు తెలిపారు.

# ఉద్యోగులూ.. వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

## : చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి



అమరావతి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఉద్యోగుల సమస్యలపై కచ్చితంగా చర్చలు జరుపుతుందని.. ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇది కాదని చెప్పారు. ఇటీవల ప్రకటించిన పీఆర్సీపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆందోళనల నేపథ్యంలో అమరావతిలో శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. హెచ్‌ఆర్ఏపైనా అన్ని ఉద్యోగ సంఘాలతో మాట్లాడతామని చెప్పారు. ఉద్యోగులు మొండి వైఖరితో వ్యవహరించొద్దని కోరారు. ''మిమ్మల్ని ద్వేషించిన, అసభ్య పదజాలతో దూషించిన వారి ట్రాప్‌లో పడొద్దు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కనుకే అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షా 30వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించే ప్రభుత్వమిది. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచడమే కాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా పే స్కేల్ ప్రకారమే చెల్లింపులు చేయాలని సూచించింది. ఇది ఏ ఒక్కరినీ

తరువాయి 2లో..

# హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్టులా

## ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి : తమ హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్టులు చేస్తారా అని ప్రభుత్వాన్ని ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వం 43 శాతం పీఆర్సీ ఇస్తే నాడు జగన్‌రెడ్డి తప్పుబట్టారన్నారు. నేడు అసలు వేతనాలకు జగన్ ఎసరు పెట్టాడని ఆయన ఆరోపించారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాల్సింది పోయి

తరువాయి 2లో..

# ఉద్యోగుల ఐఆర్‌పై వక్రీకరణలు సరికాదు



తాడేపల్లి: ఉద్యోగుల ఐఆర్‌పై వక్రీకరణలు సరికాదని రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పేర్ని నాని అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఉన్న విధానమే ఇప్పుడు అమలు చేశామని చెప్పారు. అన్ని అంశాలు తెలిసి కూడా కొందరు వక్రీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవ పరిస్థితులను ఉద్యోగులు అర్థం చేసుకోవాలని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 27 శాతం ఐఆర్ ఇచ్చామని పేర్ని నాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్

తరువాయి 2లో..




# ఏపీలో కొత్తగా 12,615 కరోనా కేసులు..

## - ఐదుగురి మృతి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా విలయతాండవం చేస్తోంది. రోజు రోజుకీ కొవిడ్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 47,420 నమూనాలు పరీక్షించగా.. కొత్తగా 12,615 కరోనా కేసులు నమోదయ్యాయి. కొవిడ్ వల్ల నిన్న విశాఖ జిల్లాలో ముగ్గురు, చిత్తూరు, నెల్లూరులో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. కరోనా బారి నుంచి నిన్న 3,674 మంది పూర్తిగా కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 53,871 యాక్టివ్ కేసులు ఉన్నాయని వైద్యారోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 2,338, విశాఖ జిల్లాలో 2,117 కరోనా కేసులు నమోదయ్యాయి.

# పాఠశాలలకు సెలవులు ఇచ్చే ఆలోచన లేదు

## ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్



గుంటూరు: నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. ఉన్నత విద్యలో కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు కోసం ఆన్‌లైన్ విధానం తప్పనిసరి అని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ కోర్సులకు రానున్న కాలంలో మరింత డిమాండ్ ఉంటుందని వివరించారు. గుంటూరు వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌తో కలిసి మంత్రి సురేశ్ ఇవాళ ఆన్‌లైన్ విద్యాభ్యాసం ప్రారంభించారు ఈ సందర్భంగా పీఆర్సీకి వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసనలు, కొవిడ్ నేపథ్యంలో పాఠశాలల నిర్వహణపై మంత్రి స్పందించారు. ''సీఎంతో సమావేశంలో ఉద్యోగులు పీఆర్సీకి అంగీకరించారు. మళ్లీ ఇప్పుడు ఆందోళన చేయడం సరికాదు. ఏదైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వంతో మాట్లాడవచ్చు. కొవిడ్ కేసులు పెరుగుతున్నా తీవ్రత లేదు. పాఠశాలలకు సెలవులు ఇచ్చే ఆలోచన లేదు. పిల్లలకు కొవిడ్ సోకితే ఆ పాఠశాల మూసివేసి తర్వాత ప్రారంభిస్తాం. కొన్ని యూనివర్సిటీలు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నాయి. కోర్టు కూడా పరీక్షలకు అనుమతి ఇచ్చింది'' అని మంత్రి సురేశ్ అన్నారు.

# గిడుతూరులో పర్యటించిన ఎంపిపి



మాకవరపాలెం : మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారయణ గురువారం పర్యటించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం పరిశీలించి పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.కోవిడ్ వ్యాప్తి నివారణ కోసం తగు జ్రాగతలు తీసుకోవాలని తెలియచేశారు. 104 వైద్యసిబ్బంది కలిసి గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామ సచివాలయంను సందర్శించి సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకం ప్రజలకు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కోవిడ్ వ్యాప్తి కలగకుండా ప్రజలకు అవగాహన కలిపించాలని సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బంది ఎంపిపి రుత్తల సత్యనారయణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయుకులు బాల, బడ్డు గోవింద, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ కరోనా నిబంధనలు పాటించాలి

**- కొయ్యూరు సిఐ స్వామినాయుడు**



గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేటలో గురువారం కొయ్యూరు సిఐ స్వామినాయుడు కరోనా నిబంధనలు పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేడిపేట మెయిన్‌రోడ్డులో మాస్కలు లేకుండా తిరుగుతున్న ప్రజలకు, వాహనదారులకు మాస్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కరోనా ఉదృతి తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా మాస్కలు ధరిస్తూ భౌతిక దూరం పాటించాలన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేడిపేట పోలీసులు పాల్గొన్నారు.

# మినీ లైబ్రరీకి పుస్తకాల వితరణ



కొయ్యూరు : పేపర్ కథనాలకు స్పందించి కొయ్యూరు మండలం చిట్టింపాడు స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు కె.శంకర్ డౌనూరు పంచాయతీ ముల్లమెట్ట గ్రామ యువత ఏర్పాటు చేసుకున్న మినీ లైబ్రరీకి కాంపిటేటివ్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కె.శంకర్ మాట్లాడుతూ ఈ గ్రామ యువత అందరూ కలిసి ఒక మినీ లైబ్రరీ నిర్మించుకొని కాంపిటేటివ్‌కి ప్రిపేరవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అలాగే నా వంతుగా ఈ గ్రామ యువతకు కొన్ని కాంపిటేటివ్ పుస్తకాలను అందిస్తున్నానని, అలాగే యువత అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డౌనూరు ఆశ్రమ పాఠశాల వార్డెన్ టి.మల్లేష్, హిందీ మాస్టార్ సింహాచలం, పిఎస్ మాస్టార్ ఉమామహేష్, గ్రామ పెద్దలు బంజన్న, బోనంగి సీతారామ్ గ్రామ యువత పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన సమన్వయకర్త




పరవాడ:- పరవాడ మండల కేంద్రం పరవాడ లో స్థానిక మండల ప్రాధమిక పాఠశాల కేంద్రంగా నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాల భవిత సెంటర్ ను బుధవారం సమగ్ర శిక్షా సహిత విద్యా విభాగం సహాయ సమన్వయకర్త సిహెచ్ దయాసాగార్ సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన ప్రధానంగా భవిత కేంద్రంలో రికార్డుల పరిశీలన,భోధనా మేటీరియల్స్ ,రిజిస్టర్స్ ను తణిఖీ చేసారు. అదేవిదంగా ఎన్టీపీసి వారు అందిస్తున్న సియస్ ఆర్ నిధులు 15 లక్షలతో నిర్మించ తలపెట్టిన భవిత కేంద్రం యొక్క స్థలాన్ని ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు టి కుమారి,జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా మహమ్మారి పై సమీక్ష



అరకులోయ విజయభాను న్యూస్ : థర్డ్ వేవ్,ఒమిక్రాన్ కేసులు గత కొద్ది రోజులుగా దేశంలోనూ,రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న దృష్ట్యా గిరి ప్రాంత ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పిలుపునిచ్చారు.కరోనా పై సమరం చేయాల్సిన సమయం ఆసన్నమైందిఅరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అరకు నియోజక వర్గం,అరకు వ్యాలీ మండలంలోని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కొర్ర గాసి అధ్యక్షతన మండల వైసీపీ శ్రేణులతో కరోనా మహమ్మారి పై సమీక్ష నిర్వహించిన గౌరవ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ గారూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ. కరోనా పై సమరం చేసే సమయం ఆసన్నమైందని, ఈ పోరులో వైయస్సార్ సిపి నాయకులు ముందుండాలని సూచించారు.

కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న ఈ క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని నాయకులను ఆదేశించారు.మాస్క్ లేనిదే బయటికి వెళ్లకూడదని,తప్పనిసరిగా శానిటైజర్ను ఉపయోగించాలని, ముఖ్యంగా భౌతిక దూరం పాటించాలని ప్రజలకు సూచించారు.

ప్రజలు కరోనా బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టి,కరోనా పై గ్రామస్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు: కొర్రా గాసి,వైస్ ఎంపీపీలు: కిల్లో రామన్న, కుమారి. కొర్రా సుమాంజలి, పీఏసీఎస్ చైర్మన్: బూర్జ హస్తిన కుమార్, బొండం సర్పంచ్: దురియా భాస్కరరావు,వార్డు సభ్యులు: షేక్ యాసిన్, సీనియర్ నాయకులు: సమర్ది రఘునాథ్, సాంబా,కిల్లో సత్యానందం,లోకోయి లక్ష్మణ్ కుమార్, శెట్టి గోపాల్,కొర్రా రామారావు,అప్పలస్వామి,బోయి సామర తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థి మృతి



అరకులోయ. మండలం లోని కొత్త బల్లుగుడ, గ్రామ పంచాయితీ, గత్తరగుడ, గ్రామమునకు చెందిన పూజారి విజయ్(22) పోలిటెక్నిక్. విద్యార్థి గత కొన్ని వారాలుగా గుండె (హృదయ) సంబంధిత వ్యాధితో అనారోగ్యంతోబాధపడుతూ

విశాఖపట్నం, కింగ్ జార్జి (కేజీహెచ్) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తన ఆరోగ్య సమస్య విషమించడంతో నిన్నరాత్రి మరణించడనీ మృతుని బందువులు తెలిపారు పూజారి విజయ్ మృతదేహం గత్తరగుడ, గ్రామమునకు తరలించిన అనంతరం..

అరకు, నియోజకవర్గ శాసనసభ్యులు గత్తరగుడ, గ్రామ మునకు సందర్శించి మృతుడి కుటుంబీకులను పరామర్శించరు అలాగే కొత్తబల్లుగుడ, గ్రామపంచాయతీ సర్పంచ్. కొర్ర రాధిక (ఎంపీటీసి బుస్థాపన కార్యక్రమానికి పాల్గొన్నారు .

## పి.ఆర్.సి జీవో వెంటనే రద్దు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి**



అరకులోయ, విజయభాను న్యూస్ : ఏ.పీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం గా ఇచ్చిన పి.ఆర్.సి జీవో వెంటనే రద్దు చేసి మరల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జె ఏ సీ సంఘం నాయకులతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా చర్చించి కొత్త పి.ఆర్.సి జీవోను కచ్చితంగా విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేయుచున్నాము. అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పి.ఆర్.సి రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు మంజూరు చేస్తూ ఉంటుంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను గొప్పగా పి.ఆర్.సి పేరుతో మోసం చేసింది. ఏ విధంగా 27% ఐ.యర్ ఉంటే తక్కువగా 23% ఫిట్మెంట్ ఇచ్చేరు ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకు అన్యాయం చేశారు అదేవిధంగా ఇంటి అద్దె భత్యాల్లో కొత సి.సి.ఎ రద్దు మధ్యతర భృతి, చెల్లింపుల్లో ను కొత, డి.ఏ బకాయిల్లో సర్దుబాటుకు నిర్ణయము పదేళ్లకు ఒకసారి వేతనా కమీషన్ అని ఇటువంటి ప్రకటన ప్రభుత్వ ఉద్యోగస్తులకు తివ్రంగా నష్టం కలుగుతుంది అసల ఉద్యోగస్తులకు చెందిన బెనిఫిట్స్ తగ్గించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరు అధికారం ఇచ్చారు.అశుతోష్ మిశ్ర కమిటి %ూ=జ% రిపోర్టు ఎందుకు బయట పెట్టలేదు సి.ఎస్ కమిటీ రిపోర్టు ఏవిధంగా తిసుకోన్నరు ఉద్యోగస్తులకు అన్యాయం చేయడం గురించిన ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల.జె.ఏ.సి నా య కు లు తో మనస్ఫూర్తిగా ఆహ్వానించి అన్ని విషయాలు పూర్తిగా చర్చించి ఇవి న్యాయపరమైన డిమాండ్లు అందువలన ఏ ఒక్క ప్రతి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం జరగకుండా పి.ఆర్.సి లో బెనిఫిట్స్ తగ్గించకుండా కొత్త పిఆర్సి జీవో వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మా కాంగ్రెస్ పార్టీ నుండి ఆందోళన చేస్తామని అదేవిధంగా లేని యెడల న్యాయస్థానానికైనా ఆశ్రయిస్తామని దేనికి కూడా వెనకడుగు వేసే ప్రసక్తి లేదని పాచిపెంట శాంతకుమారి ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు అరకు పార్లమెంట్ డిస్టిక్ ఇన్చార్జి ఆమె డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# పీఆర్సీపై పోరాటం..

విరమించే ప్రసక్తే లేదని నాయకులు స్పష్టం చేశారు.

నెల్లూరు జిల్లాలోనూ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉపాధ్యాయులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులను పలువురిని అరెస్టు చేయడంపై వెంకటగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అక్రమ అరెస్టులు చేయడం సరికాదంటూ నినాదాలు చేశారు. జిల్లాలోని ఆత్మకూరు, సంగం చెక్ పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. మరోవైపు కలెక్టరేట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న ఉపాధ్యాయులు బారికేడ్లు తోసుకొని కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు.

చిత్తూరు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతిలో జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌లను హౌస్ అరెస్ట్ చేశారు. కుప్పం, పలమనేరు నుంచి చిత్తూరు వెళ్తున్న ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకున్నారు. బంగారుపాళ్యం సమీపంలో టోల్‌గేట్ వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేసి ఎక్కడికక్కడ ఉపాధ్యాయులను నిర్బంధించారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు. సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

ఒంగోలు కలెక్టరేట్ వద్దకు భారీగా చేరుకున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శ్రీకాకుళంలో ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాంను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు బాబూరావు, గౌరవాధ్యక్షుడు భాస్కరరావును గృహనిర్బంధం చేశారు. పీఆర్సీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావును గృహనిర్బంధం చేశారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా చేపట్టారు. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కలెక్టరేట్ వద్దకు భారీగా చేరుకున్న ఉపాధ్యాయులు పీఆర్సీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కలెక్టరేట్ ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్టీయూ నేతలు నారాయణ, పవన్‌కుమార్‌ను ముందస్తు అరెస్టులు చేశారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ ఈ అరెస్టులను ఖండించారు. ఏలూరులో ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. గుంటూరు కలెక్టరేట్ ముట్టడికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. చలో కలెక్టరేట్‌కు వెళ్లకుండా పోలీసులు ముందస్తు నోటీసులిచ్చారు. పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు గృహనిర్బంధంలో ఉన్నారు.

### కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

జగన్ తెలిపారు. రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సీఎంకు అధికారులు వివరించారు.

**ఫిషింగ్ హార్బర్లు:**

రాష్ట్రంలోని 9ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4ఫిషింగ్ హార్బర్లను అక్టోబరు నాటికి పూర్తి చేస్తామని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ(తూర్పుగోదావరి), నిజాంపట్నం(గుంటూరు), మచిలీపట్నం(కృష్ణా), జువ్వలదిన్నె(నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5హార్బర్ల నిర్మాణాన్ని నిర్ధిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్ 2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సీఎం వైఎస్ జగనకు వివరించారు.

ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, పరిశ్రమలు, వాణిజ్యశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, సీఎఫ్ఎస్-ఎస్ సీఈఓ రవిసుభాష్, ఏపీ మారిటైం బోర్డు సీఈఓ కె మురళీధరన్, ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సలహాదారు వీ ఎన్ భరత్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్టులా

అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని కాగ్ నివేదికలు చెబుతున్నా ఆదాయం లేదంటూ ఉద్యోగుల పొట్ట కొట్టటం దుర్మార్గమన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో రెండున్నరేళ్లలో ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఉద్యోగులకు మొండిచేయి చూపారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీ కరణ చేస్తానని చెప్పి వారి ఆశలకు జగన్ సమాధి కట్టారని ఆయన ఆరోపించారు. ఉద్యోగుల న్యాయ పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. హక్కులు సాధించుకునే వరకు ఉద్యోగులకు టీడీపీ అండగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల ఐఆర్‌పై వక్రీకరణలు సరికాదు

జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణం చేసిన నెలలోపే ఐఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. ఐఆర్ కింద రూ.17, 918 కోట్లు ఇచ్చామని చెప్పారు. కొత్త పీఆర్సీతో జీతాల్లో కోతపడుతుందనేది అవాస్తవమని మంత్రి తెలిపారు.

## ఉద్యోగులూ.. వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

విస్మరించే ప్రభుత్వం కాదు. ప్రకటించిన పీఆర్సీతో ఉద్యోగుల జీతాలు పెరుగుతాయి. కొంతమంది మాటలు విని బురదచల్లే కార్యక్రమాలు చేయొద్దు. ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని కుట్ర చేస్తున్న కొంతమంది ట్రాప్‌లో పడొద్దు.

**ఏ రాష్ట్రంలోనైనా 27 శాతం ఐఆర్ ఇచ్చారా?**

సంక్షేమ కార్యక్రమాల అమల్లో సామాన్యుల పట్ల స్నేహపూర్వకంగా ఉన్న ప్రభుత్వం.. ఉద్యోగుల పట్ల వివక్షతో ఎందుకుంటుంది? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రూ.10వేల కోట్ల భారం పడుతున్నా పీఆర్సీకి సీఎం అంగీకరించారు. కరోనా పరిస్థితులతో ఏ రాష్ట్రంలోనైనా 27 శాతం ఐఆర్ ఇచ్చారా? పక్కనే ఉన్న తెలంగాణ ఇచ్చిందా? హెచ్‌ఆర్‌ఏపై అందరితో మాట్లాడి మంచి నిర్ణయం తీసుకుంటుంది. ఉద్యోగులు కోరుకున్న అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా పరిశీలిస్తుంది'' అని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

## నేడుఎమ్మేల్యే అదీప్ రాజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

***నాయకులు, కార్యకర్తలుకు ఎంపిపి పైలా పిలుపు***



పరవాడ : స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నేడు ఉదయం 9:00 గంటలకు తిక్కవాన్నిపాలెం, ముత్యాలమ్మపాలెం, నాయుడు పాలెం, వాడ చీపురుపల్లి హౌసింగ్ లే అవుట్ నిమిత్తం గ్రౌండింగ్ లే అవుట్ ప్రాజెక్ట్ లబ్ధిదారులతో గృహ నిర్మాణం మొదలు పెట్టించడం మరియు లే అవుట్ లో గ్రావెల్ ఫిల్లింగ్ చేయించడం గురించి లబ్ధిదారులతో చర్చింటకు విచ్చేస్తున్నారు అని పరవాడ ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ తెలిపారు. కావుమ మండలం లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు తథితర్లు ఈకార్యక్రమంలో పాల్గోనీ జయప్రదంచేయాలానీ ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ కోరారు.



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ది వర్డ్ మినిస్ట్రీస్ చర్చ్ మద్రిపాలెం లో డే స్ప్రింగ్ యూనివర్సిటీ (అమెరికా) వారు నిర్వహించిన అన్నుల్ కన్వకేషన్ ప్రదనోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్. బొల్లవరపు జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా ఫాల్గుణి సమాజంలో వివిధ రంగాల్లో రాణించిన వారికి డాక్టరేట్ లు & మరియు ఆధ్యాత్మిక మార్గం ఎంచుకొని శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేసినారు . జాన్ వెస్లీ మాట్లాడుతూ సర్టిఫికేట్ పొందిన వారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డే స్ప్రింగ్ యూనివర్సిటీ AP డైరెక్టర్ మోజెస్ , నేషనల్ డైరెక్టర్ బిషప్ అమోస్ జేమ్స్ , బిషప్ టైటస్ , డాక్టర్ . వి వి డి ప్రసాద్ ఫాల్గున్నారు.

# ఉక్కు కార్మికుల సమ్మె అనివార్యం



గాజువాక : (విజయ భాను న్యూస్) : విశాఖ ఉక్కు కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలని, అడహక్ ఎరియర్స్ చెల్లించాలని స్టీల్ ఉన్నత యాజమాన్యం దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లిన వారి నుంచి సరైన స్పందన రాని కారణంగా సమ్మె అనివార్యమని అఖిలపక్ష కార్మిక సంఘాలు ప్రతినిధులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలనే పోరాటంలో భాగంగా గురువారం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇ డి వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సి జి ఎం వర్క్స్ చక్రవర్తి గారికి వినతి పత్రం అందజేశారు.

ఈ ధర్నాను ఉద్దేశించి అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి నేటి వరకు ఉన్నత యాజమాన్యం నుంచి సరైన స్పందన రాలేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఎన్ జె సి ఎస్ లో భాగస్వామైన విశాఖ స్టీల్ ప్లాంట్ లో నేటివరకు ఉన్నత యాజమాన్యం ఆ అంశాలను పరిగణనలోకి తీసుకుని చిన్న చిన్న మార్పుల తో అంగీకరించడం సాంప్రదాయమని వారు అన్నారు. నేటి యాజమాన్యం ఆర్థిక ఇబ్బందులు పేరుతో బోర్డు ఆమోదానికి కూడా పంపకుండా తాత్సారం చేస్తోందని వారు వివరించారు. కార్మికుల అంకితభావంతో పని చేయడం వల్ల ఈ ఆర్థిక సంవత్సరం గడచిన 9 మాసాల్లో 19,370 కోట్ల అమ్మకాలు జరిగాయని, రాబోయే మూడు నెలల్లో 8500 కోట్ల అమ్మకాలు లక్ష్యంగా పెట్టుకున్నారని వారు వివరించారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే కార్మికులను ప్రోత్సహించకుండా ఎలా సాధ్యం వారు ప్రశ్నించారు. సంప్రదింపులు, చర్చలు జరపవలసిన యాజమాన్యం నిస్సిగ్గుగా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కార్మికుల సహనాన్ని పరీక్షించడం తీవ్ర అభ్యంతరకరమని వారు స్పష్టం చేశారు. కనుక కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు.

స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె. అయోధ్య రామ్, మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, వై మస్తానప్ప, వి రామమోహన్ కుమార్, దొమ్మేటి అప్పారావు, రాధాకృష్ణ, డి వి రమణ రెడ్డి, డి సురేష్ బాబు, కె సత్య రావు, బి డేవిడ్, డి ఆనందరావు, జి ఆర్ కె నాయుడు, వి బాలకృష్ణ, పరంధామయ్య, జగదీష్, నమ్మి సింహాద్రి, తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# 32 మంది అమరుల త్యాగ ఫలం విశాఖ ఉక్కు కర్మాగారం



గాజువాక : (విజయ భాను న్యూస్ ) : విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మంది అమరుల త్యాగ ఫలంతో సాధించుకున్నది అఖిల భారత రక్షణ రంగం ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి, ఎ.ఐ.టి.యు.సి. జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు కామ్రేడ్ సి.శ్రీకుమార్ అన్నారు. వైజాగ్ స్టీల్ 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ కార్మికులు 343 వ రోజు చేస్తున్న దీక్షలో సి శ్రీ కుమార్ గురువారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కుమార్ మాట్లాడుతూ 18 వేల మంది నిర్వాసితులు, 26 వేల ఎకరాల భూముల త్యాగ ఫలం విశాఖ స్టీల్ ప్లాంట్ అని అన్నారు. మళ్ళీ మోడీ నిర్ణయాలు వలన 2021 లో విశాఖ స్టీల్ ను ప్రవేటు చేయాలని చూడడం దుర్మార్గమని అన్నారు. ఏడాది పాటు చేసిన రైతుల ఆందోళనకు దిగివచ్చిన మోడీ స్టీల్ కార్మికుల నిరవధిక దీక్షలకు ఏడాదికావస్తున్న మోడీ దిగి రాకపోవడం దారుణమని మండిపడ్డారు. నిర్ణయం వెనక్కు తీసుకునేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. నాలుగు లక్షల మంది ఉద్యోగుల తరుపున పూర్తిమద్దతు ఉన్నట్లు కామ్రేడ్ సి. శ్రీకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నుంచి ఏ పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి గృహనిర్బంధం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఉద్యోగుల ఆందోళన నేపథ్యంలో ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్. ప్రకాశరావు ని గృహానిర్బంధం చేశారు. బుధవారం అర్ధరాత్రి నుంచే కొనసాగుతున్నా హౌస్ అరెస్టు పై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. విశాఖ జిల్లా కలెక్టరేట్ కు పిలుపునివ్వడంతో అర్ధరాత్రి నుంచి పోలీసులు ప్రకాష్ రావు ఇంటికి వెళ్లి కట్టుదిట్టం చేశారు.

# వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## - మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఎద్దేవా చేశారు. మండలంలోని వాలాబు గ్రామంలో గ్రామ సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి సత్యనారాయణ (బుజ్జి) తో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. వాళ్ళ పంచాయతీ పరిధిలో సుమారుగా 400 మంది ని పోడు పట్టాల పంపిణీకి అర్హులుగా గుర్తించి, కేవలం 98 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి ప్రచార ఆర్భాటం చేశారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేసి వాలంటీర్ల కుటుంబాలకు చెందిన వారిలో అధిక శాతం లబ్ధి పొందారని ఆరోపించారు. గతంలో అందరికీ పట్టాలు ఇస్తామని నమ్మబలికి ప్రతి ఒక్కరు నుంచి వెయ్యి రూపాయలు చొప్పున వైసిపి నాయకులు వసూలు చేశారన్నారు. గిరిజనులను మోసం చేస్తే పుట్టగతులు ఉండవన్నారు. వాలాబు పంచాయితీ టిడిపి సర్పంచ్ గెలుపొందిదన్న కక్షతో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు . టీడీపీ హయాంలో తప్ప వాలాబు పంచాయితీ పరిధిలో ఉన్న 14 గ్రామాలలో నేటికీ ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మాడుగుల నియోజకవర్గం లో గతంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రస్తుతం మేము చేశామని పేర్లు పెట్టుకోవడం శోచనీయమన్నారు.

గతంలో ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ఉండగా ఇంచార్జ్ గా నేను చేసిన అభివృద్ధి ఏమిటో అందరికీ తెలుసన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేతకాని ముఖ్యమంత్రి, చేతకాని మంత్రులు, ఎమ్మెల్యేలు, పాలన చూస్తుంటే సిగ్గేస్తుంది అన్నారు. మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రతిపక్షాలపై వ్యవహరించిన తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ పాలనలో మొత్తం వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయ్యాయన్నారు. ఉద్యోగులు అయోమయంలో ఉన్నారని దుయ్యపట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తిరిగి అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు, రైతాంగానికి నాయం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యేకు చేతగాక వేరే వారితో మాట్లాడడం సరికాదన్నారు. అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు గోరికట్టడం తథ్యంమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, సలుగు వరహాలునాయుడు, టోకుర్ శ్రీరామ్, జర్నీ చిన్నయ్యదొర, పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల నిర్మాణాలపై సమావేశం



పరవాడ : పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో పరవాడ ఎంపీపి పైల వెంకటపద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మరియు విశాఖ జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి. శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం నిర్మాణాలు జరగని జగనన్న కాలనీల హౌసింగ్ లేఅవుట్ల గురించి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తిక్కవానిపాలెం, ముత్యాలమ్మపాలెం, చీపురుపల్లి, నాయుడుపాలెం గ్రామ సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ మరియు ఇతర అధికారులు కలిసి తిక్కవానిపాలెం లే అవుట్ లో జగనన్న కాలనీల లబ్ధిదారులతో గృహనిర్మాణం మొదలు పెట్టించడం మరియు లేఅవుట్ లో గ్రావెల్ ఫిల్లింగ్ చేయడం గురించి,ఇల్లు పునాది పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని, అందుకు తగ్గ మౌళిక వసతులు కల్పిస్తూ, ఇంటికి అవసరమైన సిమెంట్, స్టీల్,ఇటుక వంటివి అందు బాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

త్వరగా ఇంటినిర్మాణ పనులు ప్రారంభిస్తే అంతే త్వరగా బిల్లులు పడతాయని, పునాదికి ముందు నలబై సిమెంటు కట్టలు, పునాది పూర్తయిన తర్వాత నలబై నాలుగువేలు, కిటికీ లెవల్ కు యాబైవేలఏడు వందలయాబై మరియు పది సిమెంట్ బ్యాగ్ లు,స్లాబ్ కు పంతొమ్మిది వేల ఐదు వందలుతో పాటు ఇరవై బ్యాగ్ల సిమెంటు,ఇల్లు పూర్తయిన తర్వాత నలబైఐదు వేల ఐదువందలు మరియు ఇరవై బస్తాల సిమెంటు ఇవ్వడం జరుగుతుందని హౌసింగ్ పీడి తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు ,పరవాడ ఎంపీడీవో హేమసుందరరావు, డిప్యూటీ తహశీల్దార్ వరహాలు, పరవాడ వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, నాయుడు పాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసి ఆర్జిల్లి దేవి రవి, తిక్కవాన్నిపాలెం ఎంపీటీసి సురాడ బంగార్రాజు,పిఎసియస్ ఛైర్మన్ బురద రాజు,కో అప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న,మాజీ ఎంపీటీసి చింతకాయల అమ్మోరు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన భీమిలి సీఐ జీ.వి. రమణ

భీమునిపట్నం : విలువలతో కూడిన పాత్రికేయుల సేవలు సమాజహితానికి తోడ్పడతాయని భీమిలి సీఐ జీ.వి.రమణ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భీమిలి యూనిట్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి పాత్రికేయుల సేవలు ఏంతో అవసరమని, అలాగే సమాజ హితం కోసం జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం తో పాటుగా సమాజ సేవ కై కృషి చేస్తున్న ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ ను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు జర్నలిస్టులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అసోసియేషన్ పేరిట జర్నలిస్టులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సీఐ జీ.వి.రమణకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్లాజీ రావు, కార్యవర్గ సభ్యులు ఎమ్.పి.ఏ. రాజు, భీమిలి యూనిట్ సభ్యులు గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ ఫిట్నెస్ డే సందర్భంగా ఆటల పోటీలు

భీమునిపట్నం :ఫిజికల్ ఫిట్నెస్ డే సందర్భంగా ఆటలు పోటీలు నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో ఫిజికల్ ఫిట్నెస్ డే సందర్భంగా పాడుగుపాలెం గ్రామంలో ఆటలు పోటీలు నిర్వహించామని లోడగల అచ్చిబాబు తెలిపారు.

ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆనందపురం 2 జెడ్పీటీసీ బంటుపల్లి బంగారు రాజు, బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో చందక రవి,గారి రాంబాబు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుధనం ఉట్టిపడేలా ముగ్గులు పోటీలు

## సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : తెలుగుధనం ఉట్టిపడేలా ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనియమని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. స్థానిక సెజ్ కాలనీలో గల నాయనమ్మపాలెం గ్రామంలో బుధవారం తీర్థం సందర్భంగా నిర్వహించిన ముగ్గులు పోటీలు విజేతలకు ఆయన వైసిపి నాయకులు డిఎస్ఎన్ రాజు(బుజ్జి) తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విమలానాయుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# యువకుడు ఆత్మహత్య



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీవిఎం సి నాలుగవ వార్డ్ , తిమ్మాపురంలో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం చేపల తిమ్మాపురంలో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న డి . విష్ణు(23) గురువారం ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడనీ పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. భీమునిపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

విజయభాను

## సంపాదకీయం

### భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదవడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

## కానిస్టేబుల్ కుటుంబానికి మల్లాడి పరామర్శ



యానం : యానం పోలీస్ కానిస్టేబుల్ వడ్డీ వెంకటరమణ ఇటీవల జరిగిన మురమళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం సాయంత్రం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు పాండిచ్చేరి నుండి యానం చేరుకున్న ఆయన నేరుగా మెట్టకూరు వెంకటరమణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## క్లీన్ విలేజ్ గ్రీన్ విలేజ్ పై అవగాహన సదస్సు

అన్నవరం : నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక తుని వివేకా కళాశాలలో క్లీన్ విలేజ్ గ్రీన్ విలేజ్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జే. ప్రశాంత్ గారు (ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సిఈఒ), జే. ఆదిత్య గారు(ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సభ్యులు) , వి.వీరబద్ధరావు గారు (అన్నవరం శ్రీ సత్య దేవా జూనియర్ కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు) వీరు మన పరిసర ప్రాంతాలను మరియు గ్రామాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలనే దాని పై వివరించారు.




## వై టి సి లో క్వారంటైన్ సెంటర్ ఏర్పాటు : తహసీల్దార్ ప్రకాష్ రావు..



పాడేరు : కరోనా మూడవ దశ విజృంభిస్తున్న తరుణంలో రోజురోజుకు కోవిడ్ కేసులు పెరుగుతున్నందువల్ల స్థానిక కుమ్మరి పుట్టు వద్ద ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో వంద పడకల క్వారంటైన్ సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక తహసిల్దార్ ప్రకాశ్ రావు తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ చొరవతో కోవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మాస్కులు తప్పనిసరిగా ధరించి తిరగాలని ప్రజలను సూచించారు. కోవిడ్ లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు చేయించుకొని నిర్ధారణ అయిన వెంటనే కోవిడ్ కేర్ సెంటర్ కు చేరాలని కోరారు. షాపింగ్ మాల్, పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాలలో మాస్కు తప్పని సరి అని నియమ నిబంధనలు పెట్టాలని సూచించారు. కరోనా లక్షణాలు ఉన్న ప్రతిఒక్కరూ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని,నిర్ధారణ అయిన వెంటనే కోవిడ్ కేర్ సెంటర్ కు చేరాలని కోరారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని కరోనా నివారణకు ప్రజలందరూ కృషి చేయాలని కోరారు.

## వైస్ ఎంపీపీ కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

### ఆసుపత్రి రివ్యూ మీటింగ్ లో వైస్ ఎంపీపీ చక్క సుజాతకు పుష్పగుచ్ఛం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఇటీవల వైస్ ఎంపీపీ గా ఎన్నిక కాబడిన పాయకరావుపేట నియోజకవర్గం కోట ఉరట్ల మండలం జల్లూరు గ్రామానికి చెందిన చెక్కా సుజాత కు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఆస్పత్రిలో రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే కు ముందుగా సుజాత కూడా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన జీవో ప్రకారం మండలంలో రెండవ వైస్ ఎంపీపీ గా ఎన్నిక కాబడిందుకు చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దత్తుడు బాబు, జల్లూరు సుంకపూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : అష్టమి, తిథి :అశ్వని సా.6.45, సా. 6.45 ప.వ. 2.37ల , 4.16 తె.వ.4.46 ల | శుక్రవారంవారం 21-01-2022

a **మేషం** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

b **వృషభం**: కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

c **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

d **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

e **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

f **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

g **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

h **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

i **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు.

j **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే.

k **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

L **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉపాధ్యాయులు పైఅధికారులతో సంభాషించి నపుడు మెళకువ అవసరం.

## సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయట పడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.


### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# నీరసాన్ని.. తగ్గించే బెస్ట్ ఫుడ్స్...



వికారం అనేది నిజంగానే సమస్యాత్మకం కవాచ్చు. మీరు ఆహారం చూసినప్పుడు, మీరు వాంతివస్తున్నట్లు భావించడం మరియు వెంటనే ఆహారాన్ని తినకూడ దనో కోరికను మీరు స్టాప్ చేస్తారు. అయితే, మీరు వికారాన్ని నివారించడానికి కేవలం మీరు ఆహారాన్ని తినకుండా మాస్తే అది శరీర ఆరోగ్యానికి మరింత హాని కలుగజేస్తుంది. మీలో వికారం కలగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. అది మీ పొట్టలో పండ్లు, అసిడిటి, ప్రెగ్నెన్సీ లేదా స్టొమక్ అప్ సెట్ వంటివి కారణం కావచ్చు. వికారం మరియు కడుపు నొప్పి వంటివి అజీర్ణంతో సహా వివిధ ఆరోగ్య పరిస్థితులు మరియు ఫుడ్ పాయిజన్, వైరల్ గాస్ట్రో వంటివి బయటపడవచ్చు. ఇంకా అజీర్తి లేదా స్టొమక్ అప్ సెట్, అజీర్ణం వంటివి మీరు తీసుకొనే ఆహారం చాలా వేగంగా తినడం, అతిగా తినడం, లేదా కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం, కారం లేదా గ్రీస్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల చాలా తరచుగా సంభవించే ఒక సాధారణ సమస్య వికారం. వికారంతో బాధపడుతున్నప్పుడు, మీకు ఏమి తినాలనిపించదు. వికారంగా ఉన్నప్పుడు తినేవాటిని చూసినాకూడా వెంటనే వాటిని పడేస్తారు. మీరు వికారంగా భావిస్తున్నట్లైతే, మీరు జాగ్రత్తగా ఉండాలి. మీరు ఎటువంటి ఆహారం తీసుకోవాలో వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఘుమఘుమలాడే కొన్ని ఆహారాలు(అరోమా వాసనలు) కూడా మీలో వికారం కలిగేలా చేస్తాయి. కాబట్టి మీరు వికారంతో బాధపడు తున్నప్పుడు మీకు ఉపశమనం కలిగించేందుకు కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. ఉదాహరణకు, జ్యూసీగా ఉండే ఆపిల్ తినడం వల్ల మీ మానసిక స్థితిని తగ్గిస్తుంది మరియు వికారం, వాంతులను నిరోధించే శక్తిని మీకు అంధిస్తుంది. అదేవిధంగా, నిమ్మరసం కూడా ఈ సమస్యను తగ్గిస్తుంది. మీరు వికారంతో బాధపడుతున్నప్పుడు తీసుకోవల్సిన కొన్ని ఆహారాలను ఇక్కడ అందిస్తున్నాం, వాటిని పరిశీలించండి...

**ఆపిల్స్:** పుష్కలమైన విటమిన్స్ మరియు మినరల్స్ ఉండే ఈ జ్యూసీ ఫ్రూట్ వికారానికి మంచి విరుగుడుగా పనిచేస్తుంది. మరియు మొత్తం ఆరోగ్యానికి చాలా ఆరోగ్యకరం మరియు స్టొమక్ అప్ సెట్ అనేది ఉండదు.

**అల్లం:** మంచి వాసనతో కూడిన ఈ అరోమా ఫ్లేవర్ అల్లం వికారం నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. మీకు వికారంగా ఉన్నప్పుడు, చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకోవడం కానీ లేదా అల్లం టీ, అల్లం రసం వంటి వాటిని తీసుకోవడం వల్ల వికారం నుండి తక్షణ ఉపశమనం పొందవచ్చు.

ప్రొటీనుల లోపం వల్ల కూడా ఎక్కువగా వికారం పొదుతారు. నట్స్ లో బాదం మరియు పీనట్స్ వంటివి తీసుకోవడం వల్ల మీకు కావల్సినంత ఎనర్జీ అందివ్వడంతో పాటు వికారాన్ని నివారిస్తుంది.

**బిస్కెట్స్:** క్ర్యాకర్ బిస్కెట్స్ మరియు బ్రెడ్ వంటివి స్టొమక్ యాసిడ్స్ తో చాలా లేలికగా శోషణించబడుతాయి మరియు వికారం నుండి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

**అరటిపండు:** బనాన్ తక్షణం ఎనర్జీని అందించే ఒక బూస్టర్. వికారం వల్ల మీరు ఎల్లప్పుడూ చాలా అలసట, శక్తి లేకుండా ఉన్నట్లు అనిపిస్తుంది. కాబట్టి తక్షణ శక్తి పొందడానికి మరియు వికారాన్ని నిరోధించడానికి అరటి పండ్లు చాలా ఉత్తమమైనవి. **రసాలు:** పండ్ల రసాలో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అదే విధంగా వికారాన్ని తగ్గిస్తాయి. కాబట్టి మీకు నచ్చిన మీ ఫేవరెట్ ఫ్రూట్స్ ను ఎంపిక చేసుకొని, జ్యూస్ తయారుచేసి తాగడమే. గొప్ప ఎనర్జీ.

**నిమ్మరసం:** నిమ్మరసంలో అలసటను తగ్గించే శక్తిసామర్థ్యాలు మరియు శక్తిలేకుండా ఉన్నప్పుడు మీకు కావల్సిన ఎనర్జీన తక్షణం అంధించే గుణాలు నిమ్మరసంలో పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి కొంత నిమ్మరసం తాగి మీ శరీరానికి కావల్సిన హైడ్రేషన్ అందించి, అలసటను తగ్గించుకోండి.

**పండ్లు:** వికారాన్ని నివారించడం లేదా అదుపు చేయడానికి సిట్రస్ ఫ్రూట్స్ లోని అరోమా మరియు ఫ్లేవర్ బాగా సహాయపడుతాయి. కాబట్టి వికారం తగ్గించుకోవడానికి సిట్రస్ పండ్లను లేదా పండ్ల రసాలను తీసుకోండి.


# మేలైన వంటకానికి మెళకువలు

- వీలైనంత వరకు వంటకాల్లో ఉప్పు తగ్గించాలి. వేపుళ్ల జోలికి వెళ్లకపోవడం మేలు. తప్పదనుకుంటే నాన్‌స్టిక్ ప్యాన్‌లో తక్కువ నూనెలో పదార్థాలను వేయించవచ్చు.
- శాఖాహారమే ఉత్తమమని గ్రహించాలి. పప్పులు, సోయాబీన్స్, పాలు, పాల పదార్థాల ద్వారా మనకు కావాల్సిన ప్రొటీన్లు పొందవచ్చు. మాంసమే తినాల్సిన అవసరం లేదు. మాంసాహారంలో చేపలు ఉత్తమం.
- వంటకాల్లో వీలైనంత వరకు కొవ్వు పదార్థాలు లేకుండా చూడాలి. మీగడ, వెన్న, నెయ్యి, కొవ్వుతో కూడిన మాంసం తగ్గించాలి. నేతిలో, నూనెలో వేయించిన లేదా చేసిన కూరలు, మాంసం కూరలపై చమురును జాగ్రత్తగా తొలగించాలి. వేపుళ్లను బ్లాటింగ్ లేదా టిష్యూ పేపరులో చుట్టి వత్తితీయాలి. ☐ మీగడ తీసిన, వెన్న శాతం తక్కువగా ఉండే పాలను మాత్రమే పెద్దవారికి, వృద్ధులకు తాగనివ్వాలి. ☐ పొట్టు తీసిన, మెత్తన పిండి కంటే పొట్టుతో ఉన్న గోధుమ పిండి ఉత్తమమయింది.
- నూనెలో, నెయ్యిలో వేయించిన పరోటాల కంటే ఓవెన్‌ఓలో లేదా కాల్చిన పుల్కాలు ఆరోగ్యమైనవి. ☐ పెసరట్లు చేసేటప్పుడు పప్పు నుంచి పొట్టు పూర్తిగా తీయకూడదు. కొంత పీచు పదార్థం ఉండాలి.
- ఉడకబెట్టిన గుడ్ల నుంచి సొన తీసేసి కూరలు వండాలి. ☐ ఆవిరిలో వండే ఇడ్లీలు, అదే పిండితో నూనెలో వేయించే గారెలె కంటే ఆరోగ్యకరమైనవి. ☐ పూరీలు, పకోడీలు, చేగోడీలు వంటివాటిని నూనెలో వేసిన తర్వాత ఆ నూనెను తిరిగి వాడకూడదు.
- అన్నం వార్చకుండా అత్తెసరు వండితే మంచిది. ☐ బెల్లం, పంచదార, నెయ్యి వాడకం తగ్గించాలి.
- ఆహారంలో సలాడ్లు, పండ్లు, మొలకెత్తిన గింజలు విరివిగా తీసుకోవాలి.




# కపాలభాతితో కాంతివంతమైన ఆరోగ్యం

**కపాలభాతి ప్రాణాయామం ఆడవారికి అనేక సమస్యల నుండి బయట పడటానికి చాలా సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయంలో అనేక భంగిమలను సాధన చేయవచ్చు. కపాలభాతి అనే పదం సంస్కృతం నుండి వచ్చింది. కపాల అంటే మస్తిష్కం అని,భాతి అంటే కాంతి లేదా మెరుపు అని అర్థం. ఈ భంగిమను అనుసరించటం ద్వారా చర్మంలో మెరుపు మరియు తాజాదనాన్ని గమనించవచ్చు.ఈ మార్పు అనేది ఒక్క రాత్రిలో రాదు. దీనిని సాధించటానికి చాలా కష్టపడాలి. యోగా వ్యాయామాలు శ్వాస నియంత్రణ మరియు సంతులనం నిర్వహణలో సహాయపడి శరీర అభివృద్ధిలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ప్రాణాయామం శ్వాసతో సంబంధం కలిగి ఆరోగ్యకరమైన శరీరం,మనస్సు,ఆత్మలను అందిస్తుంది. ఈ శక్తివంతమైన భంగిమ ప్రాథమికంగా చైతన్యాన్ని నింపటంలో సహాయపడి,వ్యవస్థకు ఒక టానిక్ వలే పనిచేస్తుంది. అందువల్ల ఈ ప్రాణాయామం వల్ల కపాలం శ్వాసలో మెరుస్తూ మంచి శ్వాస తీసుకుంటుంది. నిర్దిష్ట సమయంలో కపాలభాతి వ్యాయామాన్ని సాధన చేయటం ద్వారా కాపాలానికి మంచి శ్వాసను అందించవచ్చు.**



కపాలభాతి టెక్నిక్ నిర్వహించటానికి దశలు:

1. ఈ భంగిమను ప్రారంభించటానికి మీరు ఒక సౌకర్యవంతమైన స్థానంలో కూర్చోవాలి. అలాగే వెన్నెముకను నిటారుగా ఉంచి, ఉదరాన్ని సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉంచాలి.
2. మోకాళ్ళపై చేతులను ఉంచాలి. మోకాళ్ళ మీద అరచేతులను ఉంచాలి.
3. పొట్ట కింద బాగంలో దృష్టి పెట్టాలి. మంచి పరిపూర్ణత సాధించడానికి అరచేతులను మోకాళ్ళ మీద నుంచి పొట్ట కింద బాగంలో పెట్టి, ధ్యానం చేయాలి.
4. ఇప్పుడు ముక్కు రెండు రంధ్రాల ద్వారా లోతైన శ్వాసను తీసుకోవాలి.
5. ఇప్పుడు అరచేతులతో పొట్టను శాంతంగా నొక్కి శ్వాసను నియంత్రించాలి.
6. గాలిని పీల్చటం ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అందువల్ల గాలిని వదిలే క్రమం మీద దృష్టిని కేంద్రీకరించాలి.
7. మొదట 60 నుంచి 70 శ్వాసలతో ప్రారంభించాలి. ఆ తర్వాత 95 నుంచి 105 వరకు నిదానంగా పెంచుకుతూ వెళ్ళాలి. ఊపిరి అడ నట్టు అన్పిస్తే, ఆపి సాధారణ శ్వాస తీసుకోని మరల ప్రారంభించ వచ్చు.
8. ఈ ఆసనం వేసేటప్పుడు నోరు,ముక్కు రెండు అవయవాలు పనిచే స్తాయి. ముక్కు గాలి పీల్చుకోవటానికి మరియు నోరు గాలిని వదల టానికి సహాయపడుతుంది. ప్రతి రోజు 15 నుంచి 20 నిమిషాల పాటు చేస్తే మంచి పలితం కనపడుతుంది.

ఈ ఆసనం వలన కలిగే ఇతర ప్రయోజనాలు: సైనస్ ,ఊపిరితిత్తులు మరియు శ్వాస వ్యవస్థను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరమైన శక్తిని ఇస్తుంది. ఉదర కండరాలు మరియు డయాఫ్రాగమ్ కు శక్తినిస్తుంది. ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమపరుస్తుంది.

***జాగ్రత్తలు:***


గుండె సమస్యలు,ఉబ్బసం, అధిక రక్తపోటు, హెర్నియా ఉన్నవారు మరియు గర్భిణీలు ఈ ఆసనానికి దూరంగా ఉండటం మంచిది. ఈ భం గిమ ఆరోగ్యకరమైన జన నేంద్రియ వ్యవస్థకు అద్భు తంగా పనిచేస్తుంది. పున రుత్పత్తి కోసం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ భంగిమలను పుస్త కాల్లో చదివి లేదా ఫోటోలను చూసి చేయకూడదు. గురువు దగ్గర నేర్చుకొని మాత్రమే చేయాలి.

# జీవితంలో..సుఖ సంతోషాలే ఆయుష్కారకాలు


ఆయుష్షను పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చం టారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షను పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే... జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు. జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షను క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్ధంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం(పాజిటివ్ థింకింగ్)తో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హావర్డ్ ఎస్. ఫ్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు. 660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు ఫ్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. 3ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు.


# గుండెదడగా ఉందా...? అయితే ఇవి తినండి...



సాధారణంగా గుండె యొక్క స్పందనలను మనం గుర్తించలేము. గుండె దడను ఇంగ్లీష్ లో పాల్పిటేషన్స్ అని వ్యవహరిస్తారు. గుండె దడ అనగా తన గుండె తనలో వేగముగా కొట్టుకొంటున్నట్లు తోచుట. సాధారణంగా ఆందోళనగా ఉన్నప్పుడు, వ్యాయామం తరువాత కొందరిలో ఇది కొంతసేపు ఉంటుంది. గుండెదడ చాలాకాలంగా నిరంతరంగా కొనసాగేటట్లయితే దానివలన వచ్చే వ్యాధుల గురించి ఆలోచించాలి. వైద్యులను సంప్రదించి, మొదటి దశలోనే తగిన చికిత్స చేయించుకోవాలి. **గుండెదడకు కారణాలు పరిశీలించండి. 1. మానసిక ఒత్తిడి:** మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైన సమయంలో గుండెదడ వస్తుంది. **2. రక్తహీనత:** దీనివలన శరీర కణజాలానికి ప్రాణవాయువు సరఫరా తగ్గి, దానిమూలంగా ఆయాసం, గుండెదడ వస్తాయి. ముఖ్యంగా అధిక శ్రమ చేసినప్పుడు వీటిలో గుండెనొప్పి కూడా వచ్చే అవకాశం వుంటుంది. **3. విటమిన్ లోపాలు:** విటమిన్ బి లోపం వల్ల వచ్చే బెరిబెరి అనే వ్యాధిలో కూడా గుండెదడ రావచ్చు. **4. థైరాయిడ్ గ్రంధి వ్యాధులు:** థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పనిచేసే హైపర్ థైరాయిడిజం లో అనూహ్యమైన రీతిలో బరువు తగ్గి, విరేచనాలు, ఆకలి ఎక్కువగా వేయడం, గుండెదడ కనిపిస్తాయి. **5. మెనోపాజ్ సమస్యలు:** కొందరు స్త్రీలలో బహిష్టులాగిపోయే దశలో హార్మోన్ ల విడుదలలో లోపం ఏర్పడడం వలన రక్తప్రసరణ గతి తప్పి గుండెదడ ఏర్పడుతుంది. **6. మందుల దుష్ఫలితాలు:** ఉబ్బసం కోసం వాడే కొన్ని మందులు గుండెదడను కలిగించే అవకాశం వుంది. **7. గుండె జబ్బులు:** గుండె కవాటాలు వ్యాధిగ్రస్తమవడం, గుండె కండరాలు బలహీనమవడం వంటి స్థితులలో గుండెదడ రావచ్చు ప్రతి రోజూ క్రమం తప్పకుండా కొంత సేపు నడుస్తుంటే.. గుండె ఆరోగ్యముగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. కేవలం నడక మాత్రమే కాదు. ఆహరంలో చేసుకునే చిన్న చిన్న మార్పులు కూడా గుండెను ఆరోగ్యముగా ఉంచేందుకు తోడ్పడతాయి. ఆలాంటివే ఈ జాగ్రతలన్ని. వీటిల్లో కనీసం కొన్నింటినైనా ఆచరించగలిగితే మీకు మీరు మేలు సుకున్నవారవుతారు.



**ద్రాక్ష:** గుండెదడను దూరం చేయడంలో ద్రాక్షకు తిరుగులేదు. వీటిలోని పాలీఫేనాల్స్ అందుకు కారణం. అలాగే.. నల్లద్రక్షను కార్డియో ప్రోఎక్టర్స్ అంటాం. ఇవి బ్లడ్ గడ్డ కట్టకుండా కాపాడుతాయి. ద్రాక్ష లభించే కాలంలో ఎక్కువుగా తీసుకూవడం మర్చిపోకండి.



**నిమ్మరసం :** గ్లాస్ గోరువెచ్చని నీటిలో మూడు చెంచాల తేనె, నిమ్మరసం వేసుకొని పరగడుపున తాగితే శరీరంలోని మలినాలన్నీ వెలు పలకి వచ్చేస్తాయని పెద్దవాళ్ళు చెబుతుంటారు.

ఇలా చేయడం వల్ల గుండెకు లాభం చేకూరుతుంది. గుండె ఆరోగ్యముగా, పటిష్టంగా ఉంచడంలో తేనె దివ్యఅవుశుధంలగా పనిచేస్తుంది.

కాబట్టి ఇకనుంచైనా తేనె కలిపిన నిమ్మరసాన్ని రోజు తప్పనిసరిగా తాగడం అలవాటు చేసుకోండి.



***యాలకులు:*** యాలకుల పొడి వేసిన టీ తాగుతున్న కూడా గుండెదడ తగ్గుతుంది

# జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ఏయూ విద్యార్థుల స్టార్టప్ ఎడ్యుమూన్

**- చునౌతీ 2.0లో జాతీయ స్థాయిలో ఎంపికైన ఏయూ విద్యార్థుల స్టార్టప్**

**- విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. ప్రతిష్టాత్మకంగా యువతను ప్రోత్సహిస్తూ, వారిలోని సృజనాత్మక ఆలోచనలకు తగిన వేదికను అందించే విధంగా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) నిర్వహించిన చునైతి 2.0 ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. వీరు నిర్వహిస్తున్న ఎడ్‌టెక్ స్టార్టప్ ఎడ్యుమూన్ జాతీయ స్థాయిలో ఎంపికైంది. దీనికి నెక్ట్‌జెన్ టెక్నాలజీ ఫండ్-1లో భాగంగా భారీగా ఫండింగ్ లభిస్తుంది. మూడు రౌండ్‌లలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ చూపి వీరు స్థానం పొందారు.

దీనికి ఆర్థిక సహకారాన్ని పాంటాక్ వెంచర్స్ ఇండియా ఎల్‌ఎల్‌పి సంస్థ అందిస్తుంది. ఈ సందర్భంగా ఎడ్యుమూన్ ఎడ్‌టెక్ స్టార్టప్‌ను ప్రారంభించి, నిర్వహిస్తున్న ఏయూ విద్యార్థులు కాపుగంటి వికాస్, పొన్నాడ మహీధర్‌లను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలో పాల్గొని, విజేతలుగా నిలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నవ్య ఆలోచనలను ఆచరణలో చూపుతూ భవిష్యత్ తరానికి ఉపయుక్తంగా దీనిని అభివృద్ధి చేయాలన్నారు. ఏయూ స్టార్టప్ సెంటర్ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ నన్ను కదిలించింది



అమరావతి: గత ఏడాది నవంబర్ లో అనారోగ్యం పాలై అపోలో హాస్పిటల్ లో చేరిన టాలీవుడ్ సినీ దిగ్గజం కైకాల సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి పూర్తి స్థాయిలో మెరుగుపడింది. పూర్తిగా కోలుకున్న ఆయన.. తన అనారోగ్య సమయంలో సహాయం అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్‌కి ఓ లేఖ రాశారు. 'బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ, వ్యక్తిగతంగా కాల్ చేసి, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం ద్వారా మీరు చూపిన శ్రద్ధకు పట్ల నేను చాలా సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. మీరు హామీ ఇచ్చినట్టుగానే మీ ఉన్నతాధికారులు వ్యక్తిగతంగా హాజరయ్యారు, వైద్య ఖర్చులను తీర్చడానికి ఆర్థిక సహాయంతో సహా అన్ని రకాల సహాయాన్ని అందించారు. ఆ కష్ట సమయాల్లో మీ సహాయం నాకు, నా కుటుంబానికి అద్భుతమైన శక్తిని ఇచ్చింది. మీరు చూపిన ఈ శ్రద్ధ మీకు కళాకారుల పట్ల మరియు వారి శ్రేయస్సు పట్ల ఉన్న గౌరవాన్ని మరోసారి రుజువు చేసింది. ప్రజల పట్ల మీకు ఉన్న శ్రద్ధ రాష్ట్రం మంచి చేతుల్లో ఉందనే భరోసా ఇస్తుంది' అని కైకాల లేఖలో పేర్కొన్నారు.

తాను సంతకం చేయలేక పోవడంతో, తన కుమారుడు ఈ కృతజ్ఞతా లేఖపై సంతకం చేశారని ఆయన వెల్లడించారు. అంతే కాక తనకు బాగోనప్పుడు తన కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు.

# కొత్త పీ.ఆర్.సి తో సగటున 20% పెరగనున్న ఉద్యోగుల జీతం

**- విద్యుత్ రంగంలో వినూత్న సంస్కరణలతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఏపి**

**- 4530 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలకు ఫిబ్రవరి నాటికి నెట్ కనెక్టివిటీ**

**- మాచర్ల, దాచేపల్లి సెక్షన్ జాతీయ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు.**

**- ఉత్తరాంధ్ర ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కొత్త పీఆర్సీ అమలు వల్ల ఏ ఉద్యోగి వేతనమూ తగ్గదని,సగటున ప్రతి ఉద్యోగి జీతం 20 శాతం పెరుగుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ఉద్యోగులు 14.29 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని కమిటీ చెబితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 23 శాతం ఇచ్చారని ఈ విషయం ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. పెరిగే జీతాల వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.10 వేల కోట్లు అదనపు భారం, ఇతరత్రా భారం మరో రూ.10 వేల కోట్లు ఉంటుందని అన్నారు. ఉద్యోగులు గత పీఆర్సీ ఈ పీఆర్సీ మధ్య తేడా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఉద్యోగులు ఈ నెల పే స్లిప్ వచ్చే నెల పే స్లిప్ తో పోల్చిచూడాలని కోరారు. ఉద్యోగులు జీతాల బడ్జెట్ ఇతర రాష్ట్రాలకంటే ఏపిలో ఎక్కువని అన్నారు.

విద్యుత్ రంగంలో నిర్దిష్ట సంస్కరణలను చేపట్టి, వాటిని కొనసాగించడంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తోందంటూ కేంద్రప్రభుత్వం ప్రశంసించిందని, ప్రగతిశీల రాష్ట్రాల జాబితాలో ఏపీ అగ్రస్థానంలో ఉందని కేంద్రం తాజాగా ప్రకటించిందని అన్నారు. గ్రామాల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులు, విద్యార్థుల కోసం చేపట్టిన డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారని, ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో ఏర్పాటవుతున్న డిజిటల్ లైబ్రరీలకు నెట్ కనెక్టివిటీ ఫిబ్రవరి నాటికి పూర్తి కానుందని అన్నారు. ఇంకా మొదలుకాని చోట్ల పనులు వెంటనే ప్రారంభించాలని వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలపై సమీక్షలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారని అన్నారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు ద్వారా వర్క్ ఫ్రం హెం సులబతరం అవుతుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని మాచర్ల నుండి దాచేపల్లి సెక్షన్ వరకు ఎన్ హెచ్ 167 ఏడి రహదారిని 2లేన్ రోడ్ గా అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ వ్యయంలో రూ403.22 కోట్లు కేటాయించినందుకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తేలియజేసారు.

రహదారి అభివృద్ధితో ప్రయాణీకులు తమ ప్రయాణాలకు సాఫీగా సాగించడంతో పాటు ఆయా ప్రాంతాలు మరింత అబివృద్ధి చెందుతాయని అన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలను సత్వర పరిష్కారమే లక్ష్యంగా విశాఖపట్నంలో ప్రజాదర్బాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వినతులు, పిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని అన్నారు.

# విశాఖలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పీఆర్సీకి వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**కలెక్టరేట్ వద్ద ఆందోళన అరెస్టులు, గృహనిర్బంధాలు**






విశాఖపట్నం, (విజయ భాను న్యూస్) : ఏపీలో ప్రకటించిన పీఆర్సీకి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు చేపట్టిన రాష్ట్రవాప్త ముట్టడి ఉద్రిక్తంగా కొనాసాగుతోంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీకి వ్యతిరేకంగా గురువారం కలెక్టరేట్ల ముట్టడికి ఫ్యాప్టో పిలుపునిచ్చింది. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు భారీగా తరలివచ్చారు. పోలీసులు అక్కడికక్కడ ఉద్యోగ సంఘాల నాయకులను, ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. మరికొందరు నాయకులను గృహనిర్బంధం చేశారు. ప్రభుత్వం అశాస్త్రీయ పీఆర్సీ ప్రకటనపై గత రెండు రోజులుగా ఉపాధ్యాయ సంఘాలు దశలవారీ ఆందోళనలు రాష్ట్రంలో కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం ఫ్యాప్టో పిలుపుమేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునివ్వడంతో ముట్టడికి వచ్చే ఉపాధ్యాయులను పోలీసులు నిలవరిస్తున్నారు. విశాఖ కేజీహెచ్ ఔట్ గేట్, జిల్లా పరిషత్ నుంచి ర్యాలీ ప్రారంభమై ఉపాధ్యాయులు కలెక్టరేట్ ను ముట్టడించి ఆందోళన చేశారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఫ్యాప్టో ముట్టడితో భారీగా పోలీసు బందోబస్తు నిర్వహించారు. APTF రాష్ట్ర కార్యదర్శి వేణు, జిల్లా అధ్యక్షుడు కోటాన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి T. రామ కృష్ణ ,అప్పాజీ, కిరణ్ మాస్టర్ ,త్రినాథ స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆసీస్‌కు అగ్రస్థానం..

న్యూఢిల్లీ : యాషెస్ టెస్టు సిరీస్ విజయం కంగారూల జట్టుకు భలేగా కలిసొచ్చింది. ఇంగ్లాండ్‌పై 4-0 తేడాతో గెలిచిన ఆసీస్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. అత్యధికంగా 119 పాయింట్లతో ఆస్ట్రేలియా తొలి స్థానం దక్కించుకోగా.. న్యూజిలాండ్ (117) రెండో స్థానంలో నిలిచింది. ఇక దక్షిణాఫ్రికాపై టెస్టు సిరీస్‌ను ఓడిపోయిన భారత్ (116) మూడో ర్యాంక్‌కు పడిపోయింది. ఇక ఇంగ్లాండ్ (101), దక్షిణాఫ్రికా (99) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

మరోవైపు ఐసీసీ ప్రకటించిన పురుషుల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ జట్టులో ఒక్క భారతీయ క్రికెటర్‌కూ చోటు దక్కలేదు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌ను సారథిగా ఎంపిక చేసింది. అయితే పురుషుల టెస్టు జట్టులో మాత్రం ముగ్గురు టీమ్‌ఇండియా ఆటగాళ్లు చోటు సంపాదించడం విశేషం. కివీస్ ఆటగాడు కేన్ విలియమ్సన్ కెప్టెన్ కాగా.. భారత్ నుంచి రోహిత్ శర్మ, రిషభ్ పంత్, అశ్విన్ చోటు దక్కించుకున్నారు. ఇక మహిళల వన్డే జట్టులో మిథాలీరాజ్, జులన్ గోస్వామిలకు చోటు దక్కింది.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

**ఉద్యమాలకు టిడిపి పూర్తి మద్దతు**

***- మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి***



పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 11వ పిఆర్సి ఉద్యోగ ఉపాధ్యాయులకు అనుకూలంగా లేదని, ఉద్యోగులకు ప్రభుత్వం మొండి చేయి చూపించి తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి చేసిందని పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వంలో ఒక కీలక భాగం ఉద్యోగులని, అలాంటి ఉద్యోగులను విస్మరించి ఈ ప్రభుత్వం మనుగడ సాగించలేదన్నారు.కష్టపడి పని చేస్తున్నా ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ప్రకటించడాన్ని మీనమేషాలు లెక్కించడం ఏమిటన్నారు.

అధికారం కోసం ఉద్యోగులకు అనేక హామీలిచ్చి అందాలమెక్కిన ముఖ్యమంత్రి తనను నమ్మిన ఉద్యోగులను వెన్నుపోటు పొడవడం సరికాదన్నారు.పిఆర్సి 40శాతం ఫిట్మెంట్ ఇస్తూ 1. 7.2018 నుండి మేనీపోస్ట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం వలన రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం తప్పించుకోవాలనే ఒక దురుద్దేశంతో 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు పెంచి తప్పించుకుంటుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో సిపిఎస్ విధానాన్ని అధికారం చేపట్టిన వారంరోజుల్లో రద్దు చేస్తానని హామీ నేటి వరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటున్నారు. ఉద్యోగులు చేస్తున్నా పోరాటానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఉద్యోగులకు న్యాయం జరిగేంత వరకు మీ వెంట పోరాడుతామని ఆమె అన్నారు.



ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధికి టీటీడీ నుండి నిధులు మంజూరుచేయమని మంత్రి ఆదిమూలపు సురేష్ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ని కోరారు. ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు.

# 68 వ వార్డులో కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

**- భయాందోళనలో స్థానికులు**



గాజువాక : ( విజయభాను న్యూస్): జీవీఎంసీ 68వ వార్డ్ ఏపీ ఈపీడీసీఎల్ మింది విద్యుత్ ప్రాంతీయ కార్యాలయం పరిధి మింది హై స్కూల్ ఆపోజిట్ రోడ్ కుంచ మాంబ అమ్మవారి దేవాలయం దగ్గరలో విద్యుత్ స్తంభానికి చిల్లు పడి శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజుల నుంచి ఈ పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. స్తంభం కూలితే భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదని ప్రమాదం జరిగితే అధికారులదే బాధ్యత అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com